





ఉగాది పండుగ పర్వదినాన .. స్వామి పాదాలను తాకనున్న సూర్య కిరణాలు..

● వివరాలు 3లో

# కర్నూలు | నంద్యాల వార్త





30 మార్చి, 2025 | ఆదివారం | పేజీలు 4

## ఘనంగా టిడిపి అవిర్భావ దినోత్సవ వేడుకలు

**కర్నూలు హాస్పిటల్, మార్చి 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవం జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, ఎమ్మెల్సీ బి టి నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కెఈ ప్రభాకర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్, రాష్ట్ర డైరెక్టర్లు షేక్ ముంతాజ్, నంద్యాల నాగేంద్ర, ధరూర్ జేమ్స్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు వై నాగేశ్వర్‌రావు యాదవ్, పోతురాజు రవికుమార్, కెవి సుబ్బారెడ్డి, పద్మలతరెడ్డి, కార్యకర్తలు అత్యధిక సంఖలో హాజరయి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ నందు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, కీ.శే. నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయ అవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తెలుగుదేశం పార్టీ 43వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేక్ కట్‌చేశారు. అనంతరం నియోజకవర్గాల వారిగా ఎంపిక చేసిన పార్టీ సీనియర్ నాయకులకు పి హనుమంతరావు చౌదరి, కురువ పెద్ద అమీన్, మర్రి శ్రీరాములు, జి కృష్ణయ్య యాదవ్, యస్ ఖాసీం వలి, ముత్తురెడ్డి, యస్ మారుతిరావు, నగరడోన క్రిష్టప్పలను శాలువాలతో సత్కరించారు.





"ముంగిట్లో అందంగా తీర్చిదిద్దిన రంగవల్లులు..ఉదయాన్నే చిన్నారులకు నలుగుపెట్టి అమ్మ చేయించే తలంటు స్నానాలు.. షడ్రుచుల సమ్మేళనంతో ప్రపంచంలో తెలుగు వారికే సొంత మనిపించేలా తయారు చేసే పచ్చడి..పంచాంగ పఠనం, ప్రకృతి రమణీయతను పద్య గద్య కవితల ద్వారా హృద్యంగా వర్ణించే కవి సమ్మేళనాలు అన్నీ అచ్చ తెలుగు పండుగ సొంతం..అదే ఉగాది పర్వదినం.. ప్రతి సంవత్సరం చైత్ర శుక్ల పాడ్యమిని ఉగాది పండుగగా యావత్ తెలుగు వారు జరుపుకోవటం ఆనవాయితీ. ఆదివారం నుండి విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభమవుతుంది"..

తెలుగు వారి తొలి పండుగ ఉగాది. ఈ పండుగకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. 'ఉగస్య ఆది: ఉగాది' అని శాస్త్రం చెబుతుంది. యుగం ప్రారంభమైన మొదటిరోజు కనుక ఈ రోజును ఉగాది అని పేర్కొనటం జరిగింది. యుగం అంటే రెండు లేక జంట అని అర్థం. ఉత్తరాయణం, దక్షిణాయనం అనే రెండు ఆయనాలతో కూడిన సంవత్సరానికి ప్రారంభం కనుక దీన్ని యుగాది అని పిలుస్తారని వేద పండితులు చెబుతున్నారు. వేదాలను హరించిన సోమకుడనే రాక్షసుడిని మత్స్యావతారంలో శ్రీమహావిష్ణువు వధించి నాలుగు వేదాలను బ్రహ్మదేవునికి అప్పగించిన శుభదినం ఉగాది అని పురాణ ప్రతీతి. ఆ రోజునే అంటే చైత్ర శుక్ల పాడ్యమి నాడే బ్రహ్మ సృష్టిని ప్రారంభించాడని చెబుతారు. అదే విధంగా మహావీరుడైన శాలివాహన చక్రవర్తి చైత్రశుక్ల పాడ్యమి నాడే పట్టాభిషక్తుడైనాడని, అప్పటి నుంచే ప్రస్తుతమున్న శాలివాహన శకం ప్రారంభమయిందని చారిత్రక వృత్తాంతం..

**తెలుగు సంవత్సరాది ప్రారంభం:** ఉగాది రోజు నుంచే తెలుగు వారికి నూతన సంవత్సరం ప్రారంభమతుంది. కనుక ఇదే తొలి పండుగ. ఈ ఏడాది విశ్వావసు నామ సంవత్సరం ప్రతి పల్లెలోను ఈ రోజున ఇంటిని రకరకాల ముగ్గులతో తీర్చిదిద్ది, పశువులను శుభ్రం చేసి వాటికి పసుపు, కుంకుమలతో అలంకరించటం పరిపాటి. ఇక ఈ ఉగాది రోజున ప్రత్యేకంగా తీపి,పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు వంటి ఆరు రుచుల సమ్మేళంగా వేపపూత, బెల్లం, చెరకు, మామిడి ముక్కలు, అరటిపళ్ల మున్నగు వాటితో ..

● వివరాలు 2లో

"హొయలొలికించే చిగురుటాకులు..
కొత్త ఆశల లేలేత మొగ్గలు
కమ్మని తావిని వెదజల్లే తొలి పూతలు..
తనువుకి హోయినిచ్చే చిరుగాలులు
మనసుకు ఆహ్లాదాన్నిచ్చే కోయిలపాట..
ఇవన్నీ ఒకేసారి వస్తే..
దానిపేరే వసంతం..
ఇదే శుభారంభ ఉగాది..!

కోసిగి, ప్రభాతవార్త



- తెలుగు వాకిట.. ఉగాది ముచ్చట..
- విజయోస్తు..విశ్వావసు నామ..
- తెలుగు ముంగిట వసంతం.. ఇంటిల్లపాటి సంతసం..

# తెలుగు వెలుగుల వేడుక..ఉగాది..!

## నంద్యాల నియోజకవర్గంలో గ్రామగ్రామాన రెపరెపలాడిన టిడిపి జెండా

- ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి ఎన్ఎండి.ఫరూక్
- నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మంత్రి ఫరూక్, టిడిపి నేత ఫయాజ్



**నంద్యాల, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా ఊరువాడలా టిడిపి జెండా రెపరెపలాడింది. నంద్యాల శ్రీనివాససెంటర్ కాంప్లెక్సులో ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్రన్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి. ఫరూజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మంత్రి పార్టీజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరితారకరామారావు 1982 మార్చి 29న తెలుగుదేశంపార్టీని స్థాపించి 9నెలల్లోనే ముఖ్యమంత్రి పీఠం అధిరోహించి ఒక ప్రభంజనం సృష్టించారన్నారు. అనతికాలంలో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించిన ప్రాంతీయపార్టీ టిడిపి అన్నారు. రాజకీయ రంగంలోనే కాకుండ సినీరంగంలో రాముడిగా, కృష్ణుడిగా, వెంకటేశ్వరుడిగా, రాజకుమారుడిగా వివిధపాత్రల్లో అగ్రకథానాయకుడిగా ప్రజల్తో తగిన గుర్తింపు తెచ్చుకున్న యుగపురుషుడన్నారు. టిడిపి అధికారంలోనికి రాగానే కూడు, గూడు, గుడ్డ పథకాన్ని అమలు చేశారన్నారు. కిలో రూ.2బియ్యం, జనతావస్త్రాలు, సొంత ఇల్లు అందించాలన్న లక్ష్యంతో ఎన్టీఆర్ పక్కాగృహాన్ని తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టిఆర్ అని కొనియాడారు. ఎన్టిఆర్ అమలు చేసిన సంక్షేమపథకాలే నేడు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానికసంస్థలో 33శాతం రిజర్వేషన్‌తో పాటు మహిళలకు ఆస్తిలో సమానహక్కు తీసుకొచ్చిన ఘనత అన్న నందమూరితారకరామారావుకు దక్కుతుందన్నారు. రామారావు ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎన్ఎండి.ఫరూక్ పిలుపునిచ్చారు. టిడిపి యువనాయకులు ఎన్ఎండి.ఫయాజ్ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలన ఎలా ఉంది, ప్రస్తుత పాలన ఎలా ఉందో ప్రజలకు అర్థమై ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజలసంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో కనీసం గుంతలు పడిన రోడ్లకు గంపెడు మన్ను వేయలేదని విమర్శించారు. ఈ కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 17వేల కిలోమీటర్ల గుంతలమయమైన రోడ్లను పునర్నిర్మించుకున్నామన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్‌కు పోలవం జీవనాడి అని తెలిపారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో చూస్తే ఏపిలో అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా భావించి పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఎన్టిఆర్ ఆనాడు తీసుకువచ్చిన సంక్షేమపథకాలే నిదర్శనమన్నారు. ఎన్టిఆర్ ఆశయసాధనకు అందరు పాటుపడాలని ఫయాజ్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జిల్లెల్లశ్రీరాములు, ఎవిఆర్ ప్రసాద్, నంద్యాల మార్కెట్‌యార్డు ఉడ చైర్మన్ గుంటుపల్లిహరిబాబు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, గ్రామ, వార్డు టిడిపి ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.





## నంద్యాలలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- పాల్గొన్న రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టరు, జెసి,




**నంద్యాల, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి** రంజాన్‌మాసం సందర్భంగా రాష్ట్రప్రభుత్వం అన్ని జిల్లాల్లో పెద్దఎత్తున ఇఫ్తార్ విందు కార్యక్రమం చేపట్టిందని రాష్ట్రన్యాయమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాలులో పవిత్రరంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌విందులో మంత్రి ఎన్ఎండి.ఫరూక్, జిల్లా కలెక్టరు జి.రాజకుమారి, జాయింటుకలెక్టరు సి.విష్ణుచరణ్, నంద్యాల ఎఎస్పి మందజావోలి ఆల్ఫోన్, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహాపర్వీన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు. ఆధ్యాత్మిక లక్ష్యసాధన కోసం ఇస్లాంలో కొన్ని ప్రాథమిక సూత్రాలు పొందుపరచబడ్డాయని, ప్రతిరోజు ముస్లింలు ఐదుపూటలా నమాజ్ చేస్తారన్నారు. ఈ రంజాన్ నెల ఎంతో పవిత్రమైనదని అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్న సందర్భంగా చేసుకునే సంబరం లాంటిదన్నారు. ఆధ్యాత్మికతయే అంతిమ లక్ష్యంగా మనిషి తన జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు.

# మల్లన్న చెంత అంబరాన్నంటుతున్న.. కన్నడిగుల సంబరాలు..!

- పుష్పాలంకరణతో మురిసిన ప్రభోత్సవం
- నందివాహనంపై పార్వతి పరమేశ్వరులు
- మహాసరస్వతి అలంకారంలో అమ్మవారు
- వీరాచార్యుల విన్యాసాలతో కదంతొక్కిన కన్నడిగులు






**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి29, ప్రభాతవార్త**

కన్నడిగులు ఎంతో ఇష్టంగా బావించి తమ ఇంటి ఆడపడుచుకు సారె వెంటబెట్టుకోని వచ్చి ఐదు రోజలపాటు వేడుకలు చేసుకోని పుట్టింటి సారె కట్టబెట్టిపోతారు కన్నడిగులు.ఆ శ్రీశైల మల్లయ్యను తమ అల్లుడిగా భావించి తమ ఇంటి జాతరల వందలాది కిలోమీటర్లును కాలిబాటన వచ్చి ఆ శ్రీశైల మల్లయ్యను శ్రీభ్రమరాంబాదేవిని మనసారా వేడుకోని ఎటికి ఏడాది తమ మ్రొక్కులను చెల్లించుకుంటూ కన్నడిగులు శ్రీగిరిక్షేత్రంలో మురిసిపోతుంటారు.శ్రీశైలక్షేత్రం అంతా కన్నడిగులతో జనసంద్రమౌవుతుంది. ఎక్కడ చూసిన మల్లయ్య నామస్మరణంతో పరవశించిపోతుంది.ఉగాది మహోత్సవముల సందర్బంగా మూడవ రోజైన సోమవారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి.ఆ తరువాత స్వామివారి యాగశాలలో చండీశ్వర పూజ,మండపారధనలు, లోక కల్యాణం కోసం జపానుష్టానాలు రుద్రహోమం నిర్వహించబడ్డాయి.అదే విధంగా అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడ్డాయి.ఉత్సవములో భాగంగా అమ్మవారి విజశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది.కాగా సాయంత్రం గం.5.30లకు సాయంకాలం పూజలు, జపానుష్టానములు జరిపించబడ్డాయి.

**పుష్పాలంకరణతో మురిసిన ప్రభోత్సవం:** ఉగాది మహోత్సవాలలో భాగంగా సాయంకాలం గం.5.30లకు శ్రీస్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం నిర్వహించడం జరిగింది.శ్రీగిరిక్షేత్రంలో మల్లన్న ప్రభోత్సవ పుష్పాలంకరణతో మురిసింది. రథోత్సవంలో రథానికి చేసినట్లుగానే ప్రభోత్సవంలో కూడా ప్రభకు బంతి,చేమంతి, గులాబి, సుగందాలు,కనకంబరాలు,మొదలైన 11 రకాల పుష్పాలతో పుష్పాలంకరణ చేయడం జరిగింది. అశేష జనవాహిణి నడుమ ప్రభోత్సవం కనువిందు చేసింది.భక్తులేల్లరు మాడవీదుల్లో ఊరేగిన శ్రీస్వామిఅమ్మవార్లను కన్నులార దర్శించుకోని పునితులైయ్యారు.

**నందివాహనంపై పార్వతి పరమేశ్వరులు:** ఈ ఉత్సవాలలో భాగంగానే ఈ సాయంకాలం స్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ జరిపిచబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను నందివాహనసేవపై వేంచేబు చేయించి విశేష పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది.నందివాహనదీశులైన స్వామి అమ్మవార్లను దర్శించడం వలన చేపట్టిన పనులలో విజయం లబిస్తుందని,భోగబాగ్యాలు కలుగుతాయని చెప్పబడుతోంది.

**మహా సరస్వతి అలంకారంలో అమ్మవారు:** ఉగాది ఉత్సవాలలో భాగంగా శనివారంనాడు శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తికి మహాసరస్వతి స్వరూపంలో అలంకరించడం జరిగింది. చతుర్భుజాలు కలిగి ఉండి వీణ,అక్షమాల పుస్తకాన్ని ధరించిన ఈ దేవిని దర్శించడం వలన విధ్యాప్రాప్తితో పాటు అభీష్టాలు సిద్ధిస్తాయని చెప్పబడుతోంది.గ్రామోత్సవంలో కోలాటం, చెక్కభజన,జానపద పగటి వేషాల ప్రదర్శన, తప్పెటచిందు,కర్ణాటక జాంజ్,కర్ణాటక డోలు విన్యాసాలు, జానపదడోలు, నందికోలుసేవ మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

**విరాచార్యుల విన్యాసాలతో కదంతొక్కిన కన్నడిగులు:** రాత్రి గం.10.00లకు శివదీక్షా శిబిరాల వద్ద కన్నడ భక్తులచే అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వీరాచార సంప్రదాయాన్ని అనుసరించి జరిపే ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రాముఖ్యం ఉంది. అగ్నిగుండ ప్రవేశానికి ముందు వీరాచార విన్యాసాలు జరిగాయి.కర్ణాటకకు చెందిన వీరశైవ భక్తులు వీరభద్రవచనాలను పఠిస్తూ ప్రత్యేక వేషధారణలతో,వివిద వాయిద్యాల నడుమ విన్యాసాలు చేసారు.వీరిని పురవంతులు అని పిలుస్తారు.ఈ కార్యక్రమం వద్ద కట్టుదిట్టమైన భద్రతను దేవస్థానం ఏర్పాటు చేయడం జరిగింది.














# వేరువేరుగా టిడిపి ఆవిర్భావ వేడుకలు జరుపుకున్న తెలుగుతమ్ముళ్లు..!

**- రాఘవేంద్రరెడ్డి,తిక్కారెడ్డి అనుచరులు విడివిడిగా కార్యక్రమాలు**
**- బడుగు,బలహీన వర్గాలకు గుర్తింపు టిడిపితోనే సాధ్యం**



**పెద్దకడుబూరు, మార్చి 29,ప్రభాతవార్త**
బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారం కట్టబెట్టేందుకే నటసార్వభౌముడు,తెలుగు ప్రజల ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, టిడిపి సీనియర్ నాయకులు యేసేపు, దశరథరాముడులు అన్నారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరులో శనివారం టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టిడిపి ఇంచార్జ రాఘవేంద్రరెడ్డి అనుచరులు, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి అనుచరులు వేరువేరుగా జరుపుకున్నారు. రమాకాంత్‌రెడ్డి ఇంటి నుండి బస్టాండ్ వరకు రమాకాంత్‌రెడ్డి,రాకేష్‌రెడ్డి,ఈరన్నల ఆద్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి బస్టాండ్ ఆవరణలో ఉన్న టిడిపి జెండాను ఆవిష్కరించారు. అలాగే తిక్కారెడ్డి అనుచరులు నీలకంఠరెడ్డి, దశరథరాముడు, ఇంద్రసేనారెడ్డిల ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో ఉన్న టిడిపి జెండాను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వేరువేరు సభలో మాట్లాడుతూ 1982 మార్చి 20వ తేదీన నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించిన 9నెలలకే అధికారంలోకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఎన్‌టి రామారావు ప్రవేశపెట్టిన రూ. 2లకు కిలో బియ్యం, పేదలందరికి ఇళ్లు తదితర సంక్షేమ పథకాలతో రాష్ట్రం నలుమూలల విస్తరింపచేసి పేదప్రజల మన్ననలు పొందారన్నారు. ఆయన హయాంలోనే బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున,మీసేవ ఆంజనేయులు, అంజి,చిన్నతుంబళం వీరేష్‌గౌడ్, నరసింహులు, హనుమంతు,చిన్న కడుబూరు నరసన్న, లక్ష్మన్న, జాలవాడి ముక్కన్న,కంబదహాల్ మునెప్ప,మల్లకల్ మురళీకృష్ణ,హెచ్ మురవని సత్యగౌడ్, రామలింగడు, చెన్నకేశవ,నౌలేకల్ మానప్ప, నరసింహులు,గవిగట్టు హనుమంతు, బసవరాజు, ఈరన్న,హనుమాపురం ఈరన్న,రంగన్న,హెచ్ మురవని యోహాను,నరసయ్య,పెద్దకడుబూరు మబ్బు అంజనేయ,కటికె బాబు,బసలదొడ్డి కురువ,గుమ్మల రాజేష్, దస్తగిరి,ఈరన్న ఆయా గ్రామాల టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు వారిని ప్రపంచ పటంలో పెట్టింది నందమూరి ఎన్టీరామారావు.

**: జెండా ఆవిష్కరించిన.ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అది కృష్ణమ్మ.**



**ఆదోని మార్చి 29 ప్రభాతవార్త** : సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని ఎన్టీఆర్ అన్నారని.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అదే స్ఫూర్తితో పనిచేస్తున్నామని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు.దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ అన్నారు. దేశానికి అభివృద్ధి అంటే ఏంటో చూపింది చంద్రబాబు అని చెప్పారు. ఆదోని నియోజకవర్గం లోని మండగిరి గ్రామం పంచాయతీ రాయచోటి సుబ్బయ్య కాలిని నందు తెలుగు దేశం పార్టీ ఆవిర్భావమే ఒక సంచలనమని పార్టీ మొదటి గెలుపు ఒక చరిత్ర అని టీడీపీ 43వ ఆవిర్భావ సభలో కృష్ణమ్మ మాట్లాడుతూ... రాజకీయాల్లో రికార్డులు సృష్టించాలన్నా.. వాటిని బద్దలు కొట్టాలన్నా టీడీపీకే సాధ్యమన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన వ్యక్తి ఎన్టీఆర్ అని... తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. 43ఏళ్ల క్రితం టీడీపీకి పునాది వేసింది అన్న ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగు వారి సత్తా ఏంటో ఢిల్లీకి చూపించారన్నారు. ప్రజలు ప్రజాప్రభుత్వం రావాలని కోరుకున్నారన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యమన్నారు. పెన్షన్‌ను పెంచామని, దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. వచ్చే పదిరోజుల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 117 హామీలు పూర్తి స్థాయిలో అమలు చేశామన్నారు. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవను అమలు చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ పార్టీకి దక్కని కార్యకర్తలు టీడీపీకే సొంతమన్నారు. ప్రాంతీయ పార్టీకి కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు అసాధ్యమైన రికార్డ్ అన్నారు. కార్యకర్తల కోసం ప్రమాద బీమాను 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచామన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం గడిచిన పదేళ్లలో సుమారు రూ.140 కోట్లు ఖర్చు పెట్టామని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు టిడిపి నాయకులు మండగిరి మురళి, బాబురావు,లక్ష్మీకాంత్ రెడ్డి ,పరమేష్ ,రవి ,లక్ష్మయ్య, కపటి మాజీ సర్పంచ్ మాధవ్ ,బైచిగిరి సీనియర్ నాయకులు ఓంకార్, వీరా సింగ్, కాశీం, బాలు, కుప్పగల్ హనుమంతు, ఆంజనేయులు, భోజప్పా ,నాగనాథహళ్లి రవి ,గనేకల్ మల్లయ్య, సుంకయ్య, బంగారు బాబు, ఎల్లప్ప ,సవరప్ప, కె.తిమ్మప్ప మైనార్టీ సీనియర్ నాయకుడు శాదిక్ వాలి నరసప్ప ,శ్రీనివాసులు, భరత్, చిరంజీవి, వెంకటనారాయణ, జగదీష్, శివ, లక్ష్మీనారాయణ నాగరాజ్ ఇంద్రనగర్ మాజీ కౌన్సిలర్ మారుతి టీడీపీ పట్టణ మరియు మండలం నాయకులు పాల్గొన్నారు.

# జానోటిక్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన



**కర్నూలు హాస్పిటల్, మార్చి 29, ప్రభాతవార్త:** జానోటిక్ వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు ఎలా తీసుకోవాలో అంశంపై డాక్టర్ రేణుకాదేవి, డాక్టర్ నాగజ్యోతి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కుసుమ, డాక్టర్ అరుణ, డాక్టర్ హరితలు జనోసిస్‌పై వివిధ అంశాలను వారు వివరిస్తు అవగాహన కల్పించారు. శనివారం ప్రభుత్వ సర్వజన వైద్య శాల ఓల్డ్ లెక్చరర్ హాల్‌లో నిర్వహించిన జానోటిక్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని జిజిహెచ్ సూపరింటెండెంట్, కెఎంసి ప్రిన్సిపాల్ మార్గదర్శకత్వంలో మైక్రోబయాలజి విభాగపు హెచ్ఓడి డాక్టర్ రేణుకాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. వన్ హెల్త్ ప్రోగ్రామ్ ఫర్ ప్రివెన్షన్ అండ్ కం ట్రోల్ ఆఫ్ జానోసెస్ జానోటిక్ వ్యాధులపై సీఎంఈ కార్యక్రమం ద్వారా ప్రజలు మరియు పర్యావరణం మధ్య సంబంధం గురించి అవగాహన కలి ్పంచారు.

# ఘనంగా టిడిపి అవిర్భావ దినోత్సవ వేడుకలు

**కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త:**



మామిదాలపాడులో టిడిపి క్లస్టర్ 006 ఇంచార్జీ వై రామేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో 43వ తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత ్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా కోడుమూరు నియోజకవర్గ క్లస్టర్ 006 ఇంచార్జీ వై రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ తమ భుజస్థంబాలపై వేసుకొని ప్రజలకు అండగా, వెన్నుదన్నుగా నిలుస్తున్నారని కొనియాడారు. టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఉచితంగా బట్టలు, స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి, ఆదిత్యరెడ్డి, సుంకులమ్మ, పద్మ తదితరులు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్మిపురంలో టిడిపి అవిర్భావ దినోత్సవం

**- ఐటిడిపి అర్బన్ ప్రసిడెంట్ ఆధ్వర్యంలో**



**కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త:** లక్ష్మిపురం 28వ వార్డు నందు ఐటిడిపి కర్నూలు అధ్యక్షులు మురళిమోహన్, కురువ తెలుగుదేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు. ఈసందర ్భంగా జెండా అవిష్కరణ మరియు ఎన్టీఆర్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళ్లు అరి ్పంచారు. అనంతరం మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రాధా కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ వెంకటస్వామి, హరి, ఏకాంబరయ్య, నీలం రెడ్డి, రామిరెడ్డి, కృపానందం, చెన్నయ్య, శివ, తెలుగు శ్రీనివాసులు, వెంకటస్వామి, చౌడయ్య, రాజు, కమల్ బాషా, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నోబుల్ టీచర్స్ కార్యవర్గ సమావేశం



**కర్నూలు హాస్పిటల్, మార్చి 29, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా బేతంచెర్లలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు హెచ్‌ంగా పనిచేస్తున్న నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యుడు సి టి అబ్రహం ఇటీవల ఎంఈఓ-2 బేతంచెర్ల ప్రమోషన్ పొందారని ఈసందర ్భంగా జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు. జగదీష్ కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి కృష్ణ, ఎం నాగరాజు, సహాధ్యక్షులు సురేష్ గౌడ్, ట్రెజరర్ కిరణ్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ మల్లిఖార్జున, శ్రీనివాస్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మిక సమస్యల సాధనే ధ్యేయం

**- చేనేత విభాగపు రాష్ట్ర సంయుక్తా కార్యదర్శి మాదుగుండు సురేష్**



**కోడుమూరు,మార్చి 29, ప్రభాతవార్త :** చేనేత కార్మిక సమస్యల సాధనే తన ధ్యేయమని రాష్ట్ర చేనేత విభాగపు సంయక్త కార్యదర్శి మాదుగుండు సురేష్ అన్నారు. గత వైసీపీ పాలనల్లో చేనేత కార్మిక రంగాల జీవితాలలో్ల వెలుగు నింపారని గుర్తు చేశారు. ఏటా చేనేత కార్మిక సంక్షేమాని కోసం 23 వేల రూపాయలను అందించడమే గాక కార్మికులు తయారు చేసిన చీరలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించిందని, అంతే గాక కార్మికులకు సబ్సిడీపై ముడి సరుకులు అందించారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయంలో చేనేత కార్మిక సంఘాన్ని గుర్తించడం లేదన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగించే వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని, చేనేత కార్మికులు తయారు చేసిన చీరలకు గిట్టుబాటు ధరల్లేక చేనేతలు చితికి పోతున్నారన్నారు. చేనేత కార్మిక సంఘాలకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ శాఖల అధికారుల జాడ కానరావడం లేదన్నారు. వీవర్స్ తయారు చేసిన చీరలను నేతగాళ్లే విక్రయించేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అక్కడ అరువుకు చీరులను అమ్ముకుంటున్నారని వాటికిచ్చే నగదు మొత్తాలను వ్యాపారస్థులు సరైన సమయానికి చెల్లించకపోవడంతో చేనేత వృత్తి దిన దిన గండంలా మారిందన్నారు. ఇది ఇలా ఉండగా ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పవర్ లూమ్స్‌ను ఏర్పాట్లు అధికమయ్యావని, వీటి వల్ల చేనేతలు తయారు చేసిన చీరలకు మార్కెట్‌లో డిమాండ్ పడిపోతుందని విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి బతుకులీడుస్తున్న చేనేత కార్మిక సంక్షేమానికి మళ్లీ వెలుగు నింపాలంటే రాష్ట్రంలో జగనన్న పాలనే రావాలన్నారు. ఆ దిశగా వైసీపీ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావలనే లక్ష్యంతోనే నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల జన జాగృత్తి కోసం ఏర్పాటు చేస్తున్న కార్యవర్గాలన్ని వైసీపీ బలోపేతం చేసేందుకు గ్రామ స్థాయి నుంచి క్యాడర్‌ను పెంచాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

# ఘనంగా టి.డి.పి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**క్రిష్ణగిరి, మార్చి29, ప్రభాతవార్త**



మండలంలోని అన్ని గ్రామాల్లో టి.డి.పి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఆనాడు దివంగత నేత నందమూరి తారకరామారావు బడుగు బలమీన వర్గాల ప్రజల కోసం తెలుగుదేశం పార్టిని స్థాపించాడన్నారు.ఆయన అడుగుజాడల్లోనే నడిచి ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తిరిగిలేని శక్తిని అవతరించి తెలుగువాడి ఖ్యాతిని ఢిల్లీ వీధుల్లో గర్వకారణంగా నిలిచిదన్నారు.పార్టి నేటికి 43 సంవత్సరాల దాటిని సందర్భంగా పార్టి శ్రేణులు పార్టిని జెండాను గ్రామా,గ్రామాన ఎగురవేశారు.అనంతరం టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు.

# చలి వేంద్రాన్ని ప్రారంభించిన తాహశీల్దార్

**గూడూరు,మార్చి 29, ప్రభాతవార్త :**



స్థానిక తాహశీల్దార్ కార్యాలయం దగ్గర శనివారం ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని తాహశీల్దార్ రామాంజినేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి పెరుగుతున్న ఎండవేడిమికి ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రతి రోజు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా దాహార్తిని అందించేందుకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు తాగు నీటి కోసం ఇబ్బందులు పడకుండా చలి వేంద్రాల ద్వారా వారి దప్పికను తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పండుగ పర్వదినాన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి పాదాలను తాకనున్న సూర్య కిరణాలు..

**మిడుతూరు మార్చి 29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి పాదాలను ఉగాది పండుగ పర్వదినాన సూర్యాస్తమయ సమయాన సూర్యచరణాలు తాకనున్నాయి. ఎంతో చరిత్ర కలిగిన దేవాలయానికి ప్రతి ఉగాది పండుగ రోజు స్వామివారి పాదాలను సూర్య కిరణాలు తాకడం సాంప్రదాయంగా వస్తుంది. నేడు ఉగాది పండుగ సందర్భంగా సాయంత్రం స్వామి వారి పాదాలను సూర్య కిరణాలు తాకే అద్భుత దృశ్యాన్ని చూసేందుకు భక్తులు దేవాలయానికి చేరుకొని తన్మయత్వం పందెందుకు వేచి చూస్తున్నారు,

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**ప్యాపిలి మార్చి29 ప్రభాతవార్త:** ప్యాపిలి పట్టణంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం టిడిపి జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసమే ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. టిడిపి ఆశయాలను, సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ నారాయణమూర్తి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, ఖాజా పిర్, అంకిరెడ్డి, ఆర్ఈ.నాగరాజు, ఎస్ కే.వలి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# సీజనల్ హాస్టల్లో సరస్వతి పూజ

**: ఆనందంతో సంబరాలు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు**



**హోళగుంద మార్చి29 ప్రభాతవార్త:** సీజనల్ హాస్టల్లో శనివారం సాయంత్రం సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులు ఆనందంతో సంబరాలు చేసుకున్నారు విద్యార్థి దశలోనే ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థిని విద్యార్థులకు ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజు గుర్తు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పూజ అనేది ప్రతి ఒక్కరికి చిన్న దిక్సూచి లాంటిదే అని మీరందరూ భావించాలన్నారు. తల్లిదండ్రులు మనలాగా మన పిల్లలు కష్టపడకూడదు ఉన్నత శిఖరాలకు చేరుకొని తమ కాలుపై తాము నిలబడి మనకు మంచి పేరు తేవాలని ఎంతో నమ్మకంతో మిమ్మల్ని పాఠశాలలకు పంపుతున్నారన్న విషయాన్ని మర్చిపోకూడదన్నారు. ఇప్పుడు కష్టపడితే భవిష్యత్తులో గౌరవంగా బ్రతకవచ్చు అలా కాకుండా అల్లరిగా తిరిగితే చదువు మనకెందుకులే అనుకుంటే మనల్ని ఎవరు మార్చలేరు మన జీవితాలను మనమే మార్చుకోవాలని సూచించారు కష్టపడి ఇష్టంతో చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎం టి లు తుకారం, రేణుక, ఉపాధ్యాయులు దుర్గయ్య, సోహెబ్, మహిళా నాయకులు హెచ్. లలిత ఉదయభాను, సీజనల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**: చిప్పగిరిలో 43వ ఆవిర్భావ దినోత్సవం**



**చిప్పగిరి, మార్చి,29, ప్రభాతవార్త:**
తెలుగుజాతికి వన్నెతెచ్చిన మహనీయుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి క్రీస్తు శేషులు తారక రామారావు అని, మాజీ జిల్లా జడ్పిటిసి ల సంఘం అధ్యక్షుడు, చిప్పగిరి మండలం టిడిపి సీనియర్ నాయకుడు ఏరూరు మీనాక్షి నాయుడు, టిడిపి మండల కన్వీనర్ నేమకల్లు లాయర్ షేక్షావలి, చిప్పగిరి ఎంపీటీసీ ఎల్లంకి రజిని శనివారం తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన చిప్పగిరి బస్టాండ్ లో టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను మండలంలోని నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా ముందుగా నాయకులు టిడిపి జెండా అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్కు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు పార్టీ స్థాపించిన తర్వాత బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన ఘనత తారక రామారావుకు ఎన్టీ రామారావు పార్టీ స్థాపించిన మొదటి నుండి మహిళలకు రిజర్వేషన్లు, ఎస్సీ బీసీ మైనార్టీలకు రిజర్వేషన్ లు కేటాయించి వారిని రాజకీయ ఎదుగుదలకు ప్రోత్సాహాన్ని కల్పించాలని గుర్తు దివంగత తారక రామారావు అడుగుజాడల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని కులాల వర్గాల వారి అభివృద్ధికి కృషి చేస్తున్నాడని చంద్రబాబు నాయుడుతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని కొని ఆడారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశులు, సాగునీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి ధనుంజయ, జనార్దన్ స్వామి, బోగేష్ స్వామి, నేమకల్లు సన్నప్ప,సర్పంచు కుందన గుర్తి పురుషోత్తం, బంటనహాళ్ సురేష్, నగరడోన అంజి యాదవ్, సంఘాల భాస్కర్, మాజీ ఎంపిటిసి నరసింహులు, మిరపకాయల చంద్ర, ఎల్లంకి నాగరాజు, పోతురాజుల రాముడు, మేకల రామాంజనేయులు, కొండ గోవిందు, శ్రీనివాసులు, ఏరూరు శివన్న, ఎల్లంకి అమరేష్, ఎల్లంకి అశోక్, దండు ఆంజనేయ, దేగల హాల్ మాజీ సర్పంచ్ చిన్న పోతన్న, దేగుల పాడు నీటి సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, గడే కంటి భీముడు, కత్రిమాల రామాంజిని, దౌల్తాపురం హరినాథ్, బర్మే లక్ష్మీనారాయణ, తోపాటు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1నుంచి సమ్మెకు సిద్ధమైన విద్యుత్ మీటర్ రీడర్స్

**ఆలూరు రూరల్, మార్చి 29, ప్రభాతవార్త**
రాష్ట్రకమిటీ పిలుపుమేరకు కర్నూలు జిల్లా ఆలూరు సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.సంతోష్‌కు సబ్‌డివిజన్ మీటర్ రీడర్స్ శనివారం సమ్మెనోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు భూపేష్, ఆలూరు సబ్‌డివిజన్ పరిధిలోని మీటరు రీడర్లు పాల్గొన్నారు.

# గ్రామాలలో పండుగలా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**తుగ్గలి,మార్చి 29,ప్రభాతవార్త:**
మండలంలోని పలు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు పండుగలా ఘనంగా నిర్వహించారు, శనివారం చెన్నంపల్లిలో మాజీ జడ్పీచైర్మన్ బత్తిన వెంకట్రాముడు,మాబాష,అక్బర్‌బాష,రామయ్య,గిరిగేట్లలో సర్పంచ్ మధుబాబుచౌదరి. తిమ్మయ్యచౌదరి, సతీష్‌చౌదరి,బలరాముడు, రాంపల్లిలో టిడిపి మండల కన్వీనర్ తిరుపాలునాయుడు,రాంపురంలో మాజీ సర్పంచ్ చంద్రన్న,జొన్నగిరిలో సర్పంచ్ ఓబులేష్, సంఘాలబాలన్న, మిద్దెరవికుమార్ యాదవ్,లక్ష్మణ్‌స్వామియాదవ్,సంఘాలకృష్ణ, పగిడిరాయిలో ఈశ్వర్‌రెడ్డి, కొత్తూరు శివరాముడు, ఎద్దులదొడ్డిలో సర్పంచ్ రాముల విజయ్ ఆధ్వర్యంలో టిడిపి జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా బత్తిన మాట్లాడుతు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి నందమూరి తారకరామరావు టిడిపిని స్థాపించడం జరిగిందని, టిడిపి ఆవిర్భావంతోనే బలహీనవర్గాలకు రాజకీయ చైత్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవం.



**ఆదోని మార్చి29 ప్రభాతవార్త :** ఆదోని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం సంద ర్భంగా ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు పార్టీ ఆఫీసులో 43వ ఆవిర్భావం దినోత్సవం ఘనంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది, నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పులహారం వేసి నివాళులర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ఈవేడుకకు ఆదోని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉమాపతి మాట్లాడుతూ ఈరోజు ఆదోని నియోజకవర్గం లో 40 గ్రామాలలో , 42 వార్డులలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం ఘనంగా జరిగాయి .తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వారి వారి వార్డులలో మరియు, గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆదోనిలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు మేము ఎంత చేసిన తక్కువే, నారా చంద్రబాబునాయుడు ఆదేశాలిస్తే, ఇక్కడ ఉన్న మన ఆదోని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాలు ఏది ఇచ్చినా కూడా ఆదోనిలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పనిచేస్తారు, పార్టీ నాయకులకు కార్య కర్తలకు కొంకా మీనాక్షినాయుడు కుటుంబము ఎల్లప్పుడు ఋణపడి వుంటుందని తెలిపినారు .తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు అయినా కూడా, కార్యకర్తలకు పనులు చేయలేకున్నా కూడా ఇప్పటిదాకా మీనాక్షి నాయుడు గారినే నమ్ముకొని ఉన్నారు. ఉమాపతి నాయుడు అన్నగారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పాదాభివందనాలు చేస్తున్నానని తెలిపినారు. ఎందుకంటే కార్యకర్తలకు ఎంత ఇబ్బందులు ఉన్నా కూడా మా వెంటనే నడుస్తున్నారు .మేము ఏమి చెప్పినా కూడా పార్టీకి కష్టపడి పని చేస్తున్నారు అని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొనడం జరిగింది.

# మున్సిపల్ కమిషనర్ విధానం మార్చుకోవాలి

**ఆదోని రూరల్ మార్చి 29 ప్రభాతవార్త :** ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ల జారీ పట్ల మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు పేర్కొన్నారు చర్యలు తీసుకోవాలని కోరుతూ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజకు శనివారం ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు టీఎస్ డబ్ల్యూ సర్టిఫికెట్ కోసం పేద విద్యార్థులు అనేకమంది దరఖాస్తు చేసుకున్నారని సర్టిఫికెట్ పొందాలంటే వాళ్ల ఇంటి పన్ను నీటి పన్ను సంబంధించిన క్లియరెన్స్ సర్టిఫికెట్ ఉండాలని నిబంధన ఉందన్నారు. ఈ ఎస్ డబ్ల్యూ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి ఇంటి పన్నుతో నీటి పన్ను క్లియర్ ఉంటేనే సంతకం చేస్తామంటూ మున్సిపల్ కమిషనర్ కృష్ణ షరతు పెట్టడం తగదన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు పనులు లేక వేరే రాష్ట్రానికి వలస వెళ్లిన పరిస్థితి మనకి కనబడుతుందన్నారు మున్సిపాల్టీ అధికారులకు పన్నులు పైన ఉన్న శ్రద్ధ విద్యార్థులు ప్రజలు ఎదుర్కొనే వాటిపైన లేదన్నారు. ఇప్పటికే వేసవికాలం ప్రారంభమై దాదాపుగా నెల గడుస్తున్న అనేక ప్రజా సంఘాలు సేవ సంస్థలు చలివేంద్రం ఏర్పాటుచేసే పట్టణానికి ప్రజల మున్సిపాలిటీకి లక్షల రూపాయలు పన్నులు చెల్లిస్తుంటే కనీసం వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. ఈ ఎస్ డబ్ల్యూ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు శశిధర్, సంజయ్, భరత్ కుమార్, వీరేష్, మహేష్ పాల్గొన్నారు

# టెన్త్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సీఐ సుబ్రహ్మణ్యం



**మిడుతూరు మార్చి 29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరు లోని జడ్పీ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం పరిశీలించారు. సీఐ ,పరీక్షా కేంద్రం చీఫ్ మల్లికార్జున్ నాయక్ తో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పరీక్షలు నిర్వహణ కొనసాగించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముచ్చుమరి ఎస్సై శరత్ కుమార్ రెడ్డి, ఏ ఎస్ ఐ సుబ్బయ్య, కానిస్టేబుల్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి గౌరవం తెలుగుదేశం పార్టీ..: కాతా రమేష్ రెడ్డి

**మిడుతూరు మార్చి 29 ప్రభాతవార్త:**



వర్గ వైశ్యామ్యాలకు కుల మతాలకు అతీతంగా ఆవిర్భవించినది తెలుగుదేశం పార్టీ అని ఇది ప్రజల పార్టీ అని ప్రపంచంలోనే తెలుగుజాతికి గౌరవం తెచ్చిన పార్టీ అని మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి అన్నారు. మిడుతూరు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాలను ఆవిష్కరించి తమ సంబరాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రజల మద్దతుతో ముఖ్యమంత్రి పదవి చేపట్టాక ఎన్నో సంచలనాలకు కేంద్ర బిందువుగా మారింది.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పార్టీని ఎన్టీఆర్ ముందుకు తీసుకుపోతూ ఉండగా ఆయన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పార్టీని ప్రజా సంక్షేమం కోసం ముందుండి నడిపించి ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చే విధంగా పార్టీని నడిపించాడు. తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిందని, పార్టీ అభ్యున్నతికి, రాష్ట్ర సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషి వెలకట్టలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్డివారి వెంకటేశ్వర్ రెడ్డి, వైద్య అభివృద్ధి కమిటీ సభ్యులు వంగాల శివరామిరెడ్డి,టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి శ్రీనాథ్ రెడ్డి, ఎరభం ప్రమోద్, బోయ రవి, ఇంతియాజ్, నాగలూటి రవి, ఇద్దరిస్ , రోల్లపాడు స్వామి రెడ్డి,, మనోహర్ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మండల గ్రాంట్‌తో నీటి సమస్య తీర్చిన ఎం.పి.పి.

**పత్తికొండ, మార్చి 29,ప్రభాతవార్త:**
మండల గ్రాంట్‌తో మండల పరిధిలోని పెళ్ళిమాన్‌తాండా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరును శనివారం ఎం.పి.పి.నారాయణదాసు,ఇంచార్జ్ ఎం.పి.డి.ఓ స్వర్ణలత.ప్రారంభించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ లక్ష్మినాయక్ మాట్లాడుతు పెళ్ళిమాన్‌తాండాలో గతంలో వేసిన బోర్ చెడిపోయినందున వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో ఎంపిపి, ఎంపిడిఓ దృష్టికి తీసుకెళ్ళామని దీంతో వారు స్పంధించి రూ.2.30లక్షల మండల గ్రాంట్‌తో బోరు మరమ్మత్తులు చేసి నీటి సమస్యను పరిష్కారించారన్నారు. ఈసంధర్భంగా గ్రామస్తులు ఎం.పి.పి.ని, ఎంపిడిఓను ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి భాష, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించండి

**-ప్రకృతి వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించిన జిల్లాకలెక్టరు రాజకుమారిగణియా**



**నంద్యాల, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి** జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత హించాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలోని రైతు బాలమద్దులేటి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి ప్రకృతి వ్యవసాయ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలు ఇచ్చే ప్రకృతి వ్యవసాయ పద్దతులను ప్రోత్స హించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ప్రకృతి వ్యవసాయ పద్దతుల్లో పంటలు పండించడం వల్ల అధికలాభాలు రావడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించిన వారమవుతామన్నారు. దేశవాళీ వరి వంగడాలను సాగుచేసే విధానం, ప్రకృతి వ్యవసాయ నిబంధనలు పాటించడం ద్వారా రైతులకు వచ్చే నికర ఆదాయాన్ని బాల మద్దులేటిని అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో రసాయనిక ఎరువులు, క్రిమిసంహారకమందుల విని యోగాన్ని పూర్తిగా తగ్గించి సేంద్రీయ పద్దతులను అవలంభించడం ప్రధాన లక్ష్యం కావాలన్నారు. ఈ విధానంలో ఉపయోగించే జీవామృతం, ఘనజీవామృతం, బీజామృ తం వంటి ప్రాకృతిక ఇన్‌పుట్లు నేల సారవంతాన్ని పెంచి పంట దిగుబడిని మెరుగుపరచడంతో దోహదపడతాయన్నారు. దేశవాళీ వరి వంగడాలను పెంచడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించు కోవడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించవచ్చునని తెలిపారు. మాపిలైసాంబా, శివన్‌సాంబా, పుంగర్, నల్లబియ్యం, కుజుపటాలియా, నవర బియ్యం, చిట్టిముత్యాలు, మైసూర్‌మల్లిగై, గోదావరి ఇసుకలు, రత న్నచోడి, రక్తశాలి వంటి దేశవాళీ వంగడాలను సాగుచేస్తున్న విధానాని న్న కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. డ్రోన్ ఆపరేషన్‌పై డ్రోన్ పైలెట్‌గా శిక్షణ పొందిన సునీత ప్రకృతి వ్యవసాయంంలో కీలకమైన జీవామృతం పిచికారిని డ్రోన్ ద్వారా కలెక్టరు సమక్షంలో ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. డ్రోన్ వినియోగం ద్వారా వ్యవసాయ కార్మికలోటును అధిగమించి సమయాన్ని ఆదా చేసుకోవడంతో పాటు సమర్థవంతంగా పెస్టిసైడ్, జీవామృతాన్ని పంటలపై పిచికారి చేయవచ్చునని తెలిపారు. ఈ వినూత్న ప్రయోగం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతస్థాయిలో అమలుచేయడానికి అవకాశాలున్నాయని కలెక్టరు తెలిపారు. బాలమద్దులేటి ఇన్‌పుట్ షాపును సందర్శించి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. రైతులకు అధిక ఆదా యాని న్న అందించేందుకు అవసరమైన మార్గదర్శకాలు సమగ్రంగా రూపొందించు కోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతస్థాయిలో ప్రోత్స హించేందుకు ప్రభుత్వ ప్రోత్సా హకాలు, శాస్త్రీయ పరిశోధనలు మార్కెట్ లింకేజెస్ అవసరమని వ్యవసాయ అధికారులు కలెక్టరుకు వివ రించారు. దేశవాళీ వరి వంగడాల పెంపకం ద్వారా భవిష్యత్తులో వ్యవసాయంలో స్వావలంబన సాధించవచ్చునని రైతులు తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి మురళీ క్రిష్ణ, ఆళ్లగడ్డ డివిజన్ ఎడిఏ రాంమోహన్ రెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, మండల వ్యవసాయాధికారి, గ్రామసర్పంచు, వ్యవ సాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు 200 గొర్రెలు మృతి

**: కన్నీరు మున్నీరైన గొర్రెల కాపరులు**

**పగిడ్యాల, మార్చి 29, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు 200గొర్రెలు మృత్యువాతకు గురికావడంతో గొర్రెల కాపరుల యజమానులు కన్నీరు మున్నీరైన సంఘటన నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ఆంజనేయనగర్ గ్రామ సమీపంలోని కెసి కెనాల్ స్లూయిస్ వద్ద పగిడ్యాల గ్రామానికి చెందిన మాల సామేల్ పొలంవద్ద శనివారం చోటు చేసుకుంది. గొర్రెల కాపరుల కథనం మేరకు సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా వీపన గండ్ల మండలం సంగినేణిపల్లె గ్రామానికి చెందిన చెందిన గొర్రెల కాపరలు గొర్రెలకు పశుగ్రామ నిమిత్తం సంక్రాంతి పండగ ముందు నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం మోహన్, సుధాకర్, బాలస్వామి ఒక్కొక్కరు 200గొర్రెల బొప్పున 600గొర్రెలమందను తోలుకుని వచ్చారు. రోజుల గొర్రెలను బీడుపొలాలు, కాళీగా ఉన్న పొలాలలో మేపుకొని రాత్రివేళలలో రైతుల పొలాలలో వుంచుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు గొర్రెలను మేముకొంటూవుంటారు. అయితే శనివారం ఆంజనేయనగర్ సమీపంలో కెసి కెనాల్‌పై వెళ్తుండగా గొర్రెల మందముందు గొర్రెల కాపరి మోహన్ మరదలు సుజాత ముందు వెళ్తుండగా గొర్రెలు సుజాత చెప్పుపై తొక్కడంతో కింద పడటంతో గొర్రెల మంద సుజాతపై వెళ్తుండగా కేకలు వేవయడంతో సుజాతను కాపాడేందుకు గొర్రెల కాపరులు మందను ఒక్కసారిగా పక్కకు తిప్పారు. ఈనేపథ్యంలో కెసి కెనాల్ పైనుండి ఒక్కసారి గొర్రెల మంద దూకడంతో గొర్రెలకు ఊపిరి ఆడక 200గొర్రెలు మృతి చెందాయనీ గొర్రెల కాపరి మోహన్ సుధాకర్, బాలస్వామి కన్నీరుమున్నీరయ్యారు. 200 గొర్రెల ఖరీదు దాదాపు రూ. 20లక్షలు వుంటుందనీ స్థానికులు తెలిపారు. గొర్రెలు ఒక్కసారిగా మృతి చెందిన సంఘటన పలువురిని కలిచివేసింది. ఈలాసంఘటన ఎప్పుడు జరగలేదనీ స్థానికులు తెలిపారు.

# ఈ శ్రమ్ ఎక్సగ్రేషియా క్లయిమ్‌లకు ఈనెల 31వరకు గడువు

**– సహాయ కార్మిక కమీషనర్ బషిరున్నిషాబేగం**

**నంద్యాల, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి**

కేంద్ర ఉపాధి కార్మికశాఖ ఆదేశాలమేరకు అసంఘటిత రంగ కార్మికులు జాతీయ డేటాబేస్ ఈ-శ్రమ్ పోర్టల్‌లోని ఎక్స్‌గ్రేషియా క్లయిమ్‌లు ఈనెల 31వరకు పొడిగించినట్లు సహాయకార్మిక కమీ షనర్ బషిరున్నిషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదవ శాత్తూ మరణించిన, అంగవైకల్యం సంభవించిన ఈశ్రమ్ కార్డు గల అసంఘటిత రంగ కార్మికుల నామినీదారులు ఆర్థికసాయం కొరకు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**– ప్రశాంతమైన జీవితం గ్రామాల్లో గడపాలి**
**– వాహనాలకు తప్పనిసరిగా ఇన్సురెన్స్ కలిగి ఉండాలి**



**బనగానపల్లె, మార్చి29, ప్రభాతవార్త:**

ప్రాణం విలువ వెలకట్టలేనిదని వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మండల పరిధిలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. శనివారం నందివర్గం గ్రామంలో డోన్ డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి సహకారంతో నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రజలు మద్యానికి బానిసలై కుటుంబాలు విచ్చిన్నమై పిల్లలు రోడ్డుపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ పెద్ద మనుషుల ద్వారాగాని అక్కడ పరిష్కారం కాకపోతే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు వాహన పత్రాలతోపాటు ఇన్సురెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఇన్సురెన్స్ ఆసరా కల్పిస్తుందన్నారు. గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే బైండోవర్ కేసులు నమోదుచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హిజ్రాలు



**నంద్యాల, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం(రాజ్‌టాకీస్)నందు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్యాయశాఖ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్‌ను నంద్యాల హిజ్రాలు మర్యాపూర్వకంగా కలిశారు. అనంతరం వారి సమస్యలను మంత్రి ఫరూక్‌కు విన్నవించగా స్పందించి అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

# టీడీపీతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుంది

**– టీడీపీ పార్టీ కర్నూలు పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు,**
**– టీడీపీ పార్టీ ఆవిర్భావం సందర్భంగా జెండా ఆవిష్కరణ**

**మద్దికెర, మార్చి29, ప్రభాతావర్త;** టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ పార్టీ కర్నూలు పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు, మండల కన్వీనర్ శివప్రసాద్ పేర్కొన్నారు. టీడీపీ ఆవిర్భావం సందర్భంగా మండలకేంద్రమైన మద్దికెరలో టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ టీడీపీ పార్టీ అని చెప్పారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పారా రాఘవేంద్ర, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

**: స్వర్గీయ నందమూరి రామారావు విగ్రహానికి నివాళ్లులర్పించిన ఎంఎల్ఏ**
**: టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఘన సన్మానం**



**ఆత్మకూరు, మార్చి29, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్బావ దినోత్స వేడుకల సందర్భంగా శనివారం పట్టణంలోని గౌడ్‌సెంటర్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించేందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. కేక్ కట్‌చేసి వేడుకలను పెద్ద ఎత్తున్న నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు టిడిపి పార్టీ ఆవిర్బావం చేసి 43 సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా పార్టీ అంటే నమ్మకం అని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమం అంటూ ప్రజలో నిరూపించిన ఏకైక పార్టీ టిడిపి అన్నారు. రైతుల సంక్షేమం కోసం పోలవరం అమరావతి నిర్మాణం, సైబరాబాద్ ఏర్పాటుపై ఐటి విప్లవం పరిశ్రమలు, ఉదో య్యగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కిందన్నారు. కార్యకర్తలే ఆదినేతలు అనే సిద్దాంతో కోటి మంది టిడిపి కార్యకర్తల సంక్షేమం అభివృద్ధికోసం బాటలు వేసిన యువ నాయకుడు నారా లోకేష్ అని కొనియడారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలంగా ఉంటూ పార్టీ సాదించిన ప్రతి విజయం వెనుకాల కార్యకర్తల కష్టం ఉందని గుర్తు చేశారు. అందుకే కార్యకర్తలకు పార్టీ ఎల్లాపుడు అండగా ఉంటూ నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం పార్టీ ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా ప్రతి గ్రామంలో మండలం, పట్టణంలో తెలుగుదేశం జెండాను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, సీనియర్ నాయకులు కంచర్ల గోవిందరెడ్డి, శ్రీశైలం మాజీ ట్రస్టుబోర్డు చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు కలిముల్లా, నూర్‌బేగ్, ఆర్.సతీష్‌బాబు, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రావు, మహిళలు సరోజ, శిరిష, ఉమాదేవి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా టిడిపి అవిర్భావ దినోత్సవం



**ఆళ్లగడ్డ, మార్చి 29, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవం శనివారం ఆళ్లగడ్డలో ఘనంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తమ నివాసంలో స్వర్గీయ ఎన్టీరామరావు చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీరామరావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ద్వారా అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. అలాగే ఆళ్లగడ్డ ప్రజలు, రైతులు చాల సంతోషంగా ఉన్నారన్నారు. ఆయన తీసుకువచ్చిన తెలుగుగంగ ప్రాజెక్టు ఆళ్లగడ్డ ఎరియాలో ఉండడం రైతాంగానికి ఎంతో ఉపయోగం అన్నారు. అలాగే టిడిపి ద్వారా ఆయన అందించిన పథకాలతో ప్రజల గుండెల్లో ఆయన చిరసా ్థయిగా నిలిచిపోయారని తెలిపారు.

# నారాయణ పాఠశాలలో ఉగాది, రంజాన్ వేడుకలు




**కర్నూలు విద్య, మార్చి 29, ప్రభాతవార్త:** క్రోదినామ సంవత్సరానికి స్వాగతం పలుకనున్న నేపథ్యంలో మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన శనివారం ముందస్తు ఉగాది, రంజాన్‌పండుగల సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకకు క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాషా ముఖ్య అతిథిగా హాజరయి విద్యార్థులకు ఉగాది, రంజాన్ పండుగల విశిష్టతను వివరించారు. క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం అని ఈనెలను ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారన్నారు. దీక్షలు, దాన ధర్మాలు అధ్యాత్మిక సందేశాలతో సాగుతుందని మహమ్మద్ ప్రవక్త సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి ఈమాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోందన్నారు. ఉగాది, రంజాన్ పండుగలను వారి సాంప్రదాయాల ప్రకారం పూజించి సోదరభావంతో అలింగనం చేసుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్బావం నాటి నుండి పేదల పక్షపాతి

**– రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**
**– ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి**

**బేతంచెర్ల, మార్చి29, ప్రభాతవార్త:** తెలుగు జాతి ఆత్మగౌరవంతోపాటు పేదల సంక్షేమమే ధ్యేయంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఎప్పుడు పేదల పక్షపాతి అని ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందని మాట అంటే కోట్ల కుటుంబం కూడా తప్పదని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా శనివారం బేతంచెర్ల పట్టణంలోని పార్టీ కార్యాయలం, పాతబస్టాండ్, కోటపేట నందు మండల నాయకులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. అలాగే మజ్జిగను పంపిణీ చేయడం జరిగింది. అలాగే మండల పరిధిలోని రహిమాన్‌పురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను మండల నాయకులు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పింఛన్లను ప్రభుత్వం త్వరలో ప్రారంభిస్తుందని అలాగే ప్రతి హామీని త్వరలోనే నెరవేర్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. అలాగే కోట్ల కుటుంబం ఎప్పుడైనా మాట ఇస్తే అది తప్పేదేలేదన్న విషయం మీకందరికి తెలిసిందేనన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గంలోని బేతంచెర్లతోపాటు అన్ని మండలాల చెరువులను నింపి వ్యవసాయానికి సాగునీటిని అందించే విధంగా కృషి చేస్తామన్నారు. రైతులుగాని, మహిళలుగాని, యువకులుగాని ఎవరు అధైర్యపడవద్దని గత కొంత కాలంగా పథకాల ప్రారంభానికి ఆలస్యం జరిగిందని వాటిని త్వరలోనే ప్రారంభిస్తామని ఉద్ఘాటించడం జరిగింది. అలాగే మండలంలోని గ్రామ గ్రామనా టీడీపీ శ్రేణులు జెండాను ఎగురవేసి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ మండల నాయకులు యల్ల నాగయ్య, సోమశేఖర్‌రెడ్డి, బుగ్గన ప్రసన్నలక్ష్మి, పోలూరు రాఘవరెడ్డి, మేకల నాగరాజు, రూబెన్, భీమేశ్వరరెడ్డి, అంబాపురం సర్పంచ్ శ్రీనివాస యాదవ్, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు, వెంకటేశ్వర గౌడ్, భరత్‌రెడ్డి, రవీంద్ర నాయక్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ సన్నాహాక ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



**బనగానపల్లె మార్చి29, ప్రభాతవార్త:** ఏప్రిల్ 6వ తేదిన శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బనగానపల్లె పట్టణంలోని స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో సన్నాహాక ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శనివారం పర్యవేక్షించారు. ఈ మేరకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో సొంత నిధులతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అన్నదాన కార్యక్రమానికి దాదాపు 4వేల నుంచి 5వేల మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంటుంది. ఇందులో భాగంగానే శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి వేడుకల ఏర్పాట్లను మంత్రి స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. శ్రీరామ నవమి వేడుకలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాల కోసం ఆవిర్భవించిన టీడిపి

**– ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్**



**పత్తికొండ,మార్చి 29,ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల కోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం అని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ తెలిపారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్బాదినోత్సవం సంధర్భంగా మార్కెట్‌యార్డు దగ్గర ఉన్న ఎన్.టి.ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం చక్రాలరోడ్డు,తేరు బజార్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు నందమూరి తారకరామరావు టిడిపి పార్టీని స్థాపించిన 9నెలలోపే అధికారం చేపట్టి ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన మహోనీయుడు అని ఆయన కొనియాడారు. ఎన్.టి.ఆర్‌కు భారతర్న ఇచ్చినపుడే ఆయనకు నిజమైన నివాళీ అని ఆయన తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి తాను ఎప్పుడు ముందుంటానని ప్రజలు కూడా తమ వంతు సహాయ సహకారాలు అంధించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నియోజకవర్గం, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ మూలపెద్దమ్మ.. జాతరకు వేళాయే..!

**- విద్యుత్ కాంతుల వెలుగులతో శ్రీ మూలపెద్దమ్మ ఆలయం**
**- రేపటి నుంచి శ్రీ మూలపెద్దమ్మ అమ్మవారి జాతర**
**- ఏర్పాట్లు పూర్తి చేశాం.. ఆలయ ఈవో ఎస్.రామలింగారెడ్డి**



**గడివేముల, మార్చి29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజలిల్లుతున్న శ్రీ మూలపెద్దమ్మ అమ్మవారి జాతర మహోత్సవం రేపటినుంచి (మార్చి31వ తేదీ నుంచి) ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రామలింగారెడ్డి తెలిపారు. జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఫెస్టివల్ చైర్మన్ దేశం రమణారెడ్డి, కమిటీ సభ్యులు, నిర్వాహకులు తెలిపారు. ప్రతి యేడాది ఉగాది పండగ మరుసటి రోజు నుంచి జరిగే ఉత్సవాలకు వేలాది మంది భక్తులు హాజరై కోరిన కోరికలు తీర్చిన అమ్మవారిని, కొలిచిన భక్తులకు ఇలవేల్పు, సంతానం లేనివారికి సంతానప్రాప్తిని ప్రసాదిస్తూ, ఆపదలో ఉన్న వారిని కాపాడుతూ భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతోంది శ్రీ మూల పెద్దమ్మతల్లి. ఆ అమ్మవారిని కొలిచే భక్తులు జాతర రోజున మొక్కుబడి చెల్లించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది.

**– మూలపెద్దమ్మ అమ్మవారి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**: ఆలయ కార్యనిర్వహణాధికారి రామలింగారెడ్డి**



ఎంతో మహిమగల అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రామలింగారెడ్డి తెలిపారు. మూలపెద్దమ్మ ఉత్సవాలను ఈనెల 31వ తేదీన సోమవారం నుంచి దేవస్థానం వారిచే అమ్మవారికి ఆకుపూజ, కుంకుమార్చన పూజలు చేపడతామన్నారు. సాయంత్రం 3 గంటలకు ఘటానికి వెళ్లే కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు బోనము కుండలతో అమ్మవారిని దర్శనం చేసుకోకున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 1వ తేదీన మంగళవారంరోజున అమ్మవారికి ఆకుపూజ, కుంకుమార్చన, పూజా కార్యక్రమాలు చేపడతామన్నారు. జాతర సందర్బంగా ఆర్టీసీ డిపో వారు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఉగాది పర్వదినం సందర్బంగా జాతరకు వచ్చే భక్తులకు, మండల ప్రజలకు ఆలయ ఈఓ శుభాకాంక్షలు తెలియజేశారు.

**– అమ్మవారి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం**
**: ఆలయ ఫెస్టివల్ చైర్మన్ దేశం రమణారెడ్డి**

శ్రీ మూలపెద్దమ్మ అమ్మవారి జాతరకు విచ్చేస్తున్న భక్తులు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఫెస్టివల్ చైర్మన్ దేశం రమణారెడ్డి తెలిపారు. నెల రోజులపాటు ప్రతి మంగళవారం మూల పెద్దమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికంగా వస్తుంటారని, ఈ సమయంలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగలకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

**– ఉచిత వైద్యశిబిరం, ఉచిత కూల్ వాటర్ పంపిణీ చేస్తాం**
**: జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం**

శ్రీ మూలపెద్దమ్మ అమ్మవారి జాతర సందర్భంగా జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో మార్చి 31, ఏప్రిల్ 1వ తేదీన రెండు రోజులు ఉచిత వైద్యశిబిరం, ఉచిత కూల్ వాటర్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం తెలిపింది. గత పది సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు.

**– జాతరకు పోలీసు బందోబస్తు ; ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి**

పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మూల పెద్దమ్మ జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయిలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి తెలిపారు. గ్రామంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

